ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 24.09.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నాగార్జున సాగర్ కాలువ మరమ్మతులు రేపటిలోగా పూర్తిచేసి పంటలకు సాగు నీరు ఇవ్వాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

2. పొగాకు రహిత సమాజ నిర్మాణంలో యువత ముఖ్యపాత్ర నిర్వహించాలని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయమంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కోరారు.

3. వికారాబాద్ జిల్లాలో మూడు కీలకమైన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారుల్లో చేర్చాలని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.

4. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారని బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

UTTAM: అకాల వర్షాలను ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని నీటిపారుల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగిత

రామచంద్రపురం వద్ద సాగర్ కాలువకు పడిన గండి పూడ్చివేత పనులను శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డితో కలిసి పరిశీలించారు. పనుల ఆలస్యం పట్ల ఖమ్మం జిల్లా ఎస్ఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపటి వరకు పనులు పూర్తి చేసి.. ఎకరం నేల కూడా ఎండకుండా పంటలకు నీరు అందివ్వాలని అధికారులను ఆదేశించారు. గత పాలకుల వైఫల్యం కారణంగా నీటిపారుదల శాఖ నిర్లక్ష్యానికి గురైనట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 700 మంది ఇంజనీర్లు , 1800 మంది లస్కర్ల నియామకానికి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. (PTC)

ROADS: వికారాబాద్ జిల్లాలో కీలకమైన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారుల్లో చేర్చాలని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. కొత్త ఢిల్లీలో ఈరోజు గడ్కరీని ఆయన నివాసంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. తమ నియోజకవర్గంలో 7 రహదారులకు కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి నుంచి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రిని కోరినట్లు ప్రసాద్ కుమార్ తెలిపారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, ఇతర నాయకులు కేంద్రమంత్రిని కలిశారు. PN

MAHESHWAR: రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారని బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వ అవినీతి ఆరోపణలపై సీబీఐ విచారణ జరిపించాలని ఎందుకు కోరడం లేదని హైదరాబాద్ లో ఈ రోజు జరిగిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర

ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ 9 ఏళ్ల పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై బహిరంగ చర్చకు రావాలని మహేశ్వర్ రెడ్డి శాసనసభ్యుడు కేటీ రామారావు, ఇతర బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. అవినీతి అక్రమాలపై బీజేపీ పదే పదే తగిన ఆధారాలతో ప్రశ్నిస్తున్నా.. కాంగ్రెస్ నాయకులు మౌనం వహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకత్వ ప్రయోజనాలను కాపాడుతుందని, తారకరామారావు ఇతర మంత్రులు, కేసీ వేణుగోపాల్ తో సహా ఢిల్లీ కాంగ్రెస్ నాయకులతో కుమ్మక్కవుతున్నారని బీజేపీ నాయకుడు ఆరోపించారు. PN

KTR: పేదలు మరో చోట ఆశ్రయం తీసుకోవడానికి కూడా అవకాశం ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విచక్షణరహితంగా ఇళ్లు, వ్యాపార పరమైన నిర్మాణాలను కూల్చివేస్తున్నదని బీఆర్ఎస్ కార్యానిర్వహక అధ్యక్షుడు కేటీ రామారావు విమర్శించారు. హైడ్రా పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి న్యాయస్థానానికి వెళ్లి స్టే ఉత్తర్వులు తెచ్చుకునేందుకు వీలుగా నోటీసులు ఇచ్చిన ప్రభుత్వం.. పేదలను మాత్రం వీధిపాలు చేస్తోందని ఆరోపించారు. శేరిలింగంపల్లిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబసభ్యులు రాష్ట్రాన్ని దోచుకుంటూ.. అణగారిన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని రామారావు ఆరోపించారు. తిరుపతి రెడ్డి మాధాపూర్ లో కమిషన్ షాపు నిర్వహిస్తున్నట్లు శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ స్వయంగా ఆరోపించిన విషయాన్ని గుర్తుచేశారు. శేరిలింగంపల్లి ఉపఎన్నిక ఖాయమని.. బీఆర్ఎస్ అక్కడ తప్పక విజయం సాధిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. DESK

DK ARUNA: మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలో త్వరలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ హామీ ఇచ్చారు. ఈరోజు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా.. దేవరకద్రలోని రైల్వే గేట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్థానికుల ఇబ్బందులను రైల్వే శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా అండర్ బ్రిడ్జి నిర్మాణం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. (PTC)

**కీలక తీర్మానాలు** : వరంగల్ లో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఈరోజు గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ సర్వ సభ్య సమావేశం తీర్మానించింది. మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ , శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు , రేవూరి ప్రకాష్ రెడ్డి .. కార్పోరేటర్లు , అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. హైదరాబాద్ తరువాత వరంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు, అన్ని చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని.. ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని మంత్రి చెప్పారు. PTC

RAID: ఆదాయపుపన్ను శాఖ అధికారులు హైదరాబాద్ నగరంలో పలు ముఖ్యమైన చోట్ల ఈ ఉదయం నుంచి ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. కూకట్ పల్లి, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, బషీర్ బాగ్ తదితర ప్రాంతాల్లో పలు ఆర్థిక ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థల్లో ఐటీ అధికారులు పది బృందాలుగా విడివడి సోదాలు జరిపారు. ఒక టెలివిజన్ ఛానల్ నిర్వహిస్తున్న బొల్లా రామకృష్ణ అనే వ్యాపార వేత్తకు చెందిన

కార్యాలయంలోనూ, కూకట్ పల్లిలోని నివాసంలోనూ ఐటీ బృందాలు సోదాలు చేశాయి. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. PN

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా :** ఈ నెల 28న శామీర్ పేట లోని నల్సార్ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేస్తున్న సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అధికారులను ఆదేశించారు. ఈరోజు జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట్ విమానాశ్రయానికి చేరుకుంటారని.. అక్కడి నుంచి పర్యటన ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.PTC

**FC**: ఆంధ్రప్రదేశ్ లో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీని నిరసిస్తూ.. పలు హైంధవ సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం వద్ద జరిగిన ఆందోళనలో పాల్గొన్న నాయకులు.. ప్రసాదం కల్తీ చేసిన ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవహారాలపై దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. DESK

**TOBBACO:** యువత పూర్తిగా పొగాకు ఉత్పత్తులు మానివేయాలన్న అవగాహన కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయమంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ ఈరోజు ప్రారంభించారు. పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై చైతన్యం కలిగించేందుకు కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. మన దేశంలో ఏటా పొగాకు వాడకం వల్ల సుమారు 13 లక్షల మంది చనిపోతున్నారని, దీనిపై అవగాహన కలిగించడంలో యువత

ముఖ్య పాత్ర నిర్వహించాలని కోరారు. యువత దేశ భవిత అని అన్నారు. భారత్ ను పొగాకు రహిత దేశంగా మార్చే విషయంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ప్రతాప్ రావ్ జాదవ్ తెలిపారు.NSD

**MBNR:** మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు.. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ లోని పిల్లలమర్రిలో నిర్వహించారు. అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్.. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. రోడ్ల పై ఉన్న చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ... అక్టోబర్ 2 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ .. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు, దేశం ఆరోగ్యం, అభివృద్ధి సాధిస్తారని అన్నారు. అనంతరం పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు.

**ROADS**:

Assembly Speaker Gaddam Prasad Kumar urged Union Minister for Road Transport and Highways Nitin Gadkari to upgrade three key State roads in the Vikarabad constituency to National Highways. During a meeting at Gadkari's official residence in New Delhi today, Prasad Kumar also requested the release of funds under the Central Road Infrastructure Fund (CRIF) scheme for seven roads in the constituency, a statement said. Chevella MP Konda Visveswara Reddy, Peddapally MP Gaddam Vamsi Krishna, Chennur MLA Gaddam Vivek Venkataswamy and other leaders including Manik Reddy were present at the meeting. 10 PN

**TOBACCO :**

Minister of State for Health Prataprao Jadhav today launched the Tobacco-Free Youth Campaign 2.0 in New Delhi. Speaking on the occasion, Jadhav said through this campaign awareness will be created among people on harmful effects of tobacco consumption. He said, in India every year around 13 lakh people die due to the consumption of tobacco. The Minister said the contribution of youth is important in